# నా కల

శ్రీ సో. రామచంద్ర అగస్త్య బి.ఎ.,

మహిళాసమాజం క్రిక్కిరిసిపోయివుంది. ఇసక వేసినా రాలనంత దట్టంగా ఉన్నారు జనం. వాళ్లంతా ఆడవాళ్లే అని చెప్పవలసిన అవసరంలేదు. ఏదో ముగ్గురునలుగురు మొగ వాళ్లం మాత్రం ముందు బెంచీమీద కూర్చునివున్నాం. సాయంత్రం అయిదుగంటలుకూడ కాలేదు, ఉక్కిరి బిక్కిరి ఆయిపోయేంత క్రిక్కిరిసివున్నారు జనం. అధ్యక్షపదవి వహింపబోతూన్న పార్వతీదేవిగారు వంచేశారు,ఆమెప్రవేశించినతక్షణం కరతాళధ్వనులు చెలరేగేయి. అబ్బా ఈ ఆడవాళ్లు గొడవ పెట్టేస్తు న్నారుబాబూ! అక్కడికి వచ్చిన స్త్రీలు సంతకి వచ్చినట్లుగా కనబడుతున్నారు కాని, సమావేశము నకు వచ్చినట్లుగా కనబడలేదు. ప్రతీ స్త్రీ తనకూడా ఇద్దరు ముగ్గురు చంటిపిల్లల్ని వెంటపెట్టుకురావడం, వాళ్ల నందరినీ బెంచీమీద సావకాశంగా కూర్చో బెట్టించడం. పక్కన ఇంకో స్త్రీ, కూర్చోడానికి స్థలంలేక కాళ్లు పీక్కుపోయేంతసేపు నిల్చున్నాను, తన పిల్లల్లో ఒకదానిని తన ఒడిలో కూర్చోబెట్టు కుని ఆమె కూర్చోడానికి కాస్తస్థలమిద్దాము అనే ప్రయత్నం ఈషన్మాత్రమైనా చేయలేకపోవడం అక్కడకు వచ్చిన స్త్రీలలక్షణంగా తోచింది. పురుషులకున్న విశాలహృదయం స్త్రీలకుఎందుకులేదా అని ఆలోచించసాగాను. ఇంతలోగా కరతాళ ధ్వనులు మళ్లా చెలరేగేయి. కార్యదర్శి పార్వతీదేవిని అధ్యక్షపదవి వహించవలసినదిగా వేడుకున్నది. మందహాస వదనారవిందముతో శంభురాణి సభని అలంకరించినది. తొలిపలుకు ఆమె పలుకనారంభించినది. "సోదరీ సోదరులారా ! ఈనాడు "స్త్రీకి పురుషునితో సరిసమానముగా హక్కులీయవలెను" అను విషయము చర్చనీయాంశము. ఈ విషయమును శ్రీమతి సరస్వతి ఉపపాదించును" అని ఆమె ముగించేలోగా అథవా. పదినిముషాలైనా పట్టివుంటుంది. స్థూలకాయ, మాటబైటికి వచ్చేలోగా ఉక్కిరి బిక్కిరైపోతుందామె. "అమ్మా మీరేల ఇంతశ్రమ పడి ఇచ్చటికి విచ్చేసితిరి. విచ్చేసితిరిపో ఏల అంత శ్రమపడి ఉపన్యసింపవలెను" అని నాలోనేను అనుకున్నాను సకరుణగా.

సరస్వతి ఉపక్రమించినది: "ప్రాచీన కాలములో స్త్రీస్థితి సాంఘికముగా చాలాబాగా ఉండేది అనే చెప్పవలసియున్నది- ఆకాలంలో స్త్రీలూ పురుషులూకూడా కలిసి అస్త్రవిద్య, గానవిద్య, వేదములను క్షుణ్ణముగా చదువుట ఇత్యాది నేర్చుకునేవారు. ఇందుకు తార్కాణం రుక్మిణీ సుభద్రల సారథ్య నైపుణ్యమూ, నరకాసుర వధలో పాణింబయ్యెద చక్కగా తురిమిరణవిహారము సల్పిన సత్యభామ యొక్క రణకౌశలమూ- ఆ కాలమున స్త్రీకి వివాహ విషయమునందు కూడా స్వేచ్ఛనిచ్చారు. స్వయంవరపద్ధతి అమలులో ఉండినది. దమయంతి తాను వలచిన నలుని నిండుసభలో పుష్పమాలాలంకృతినిగాచేసి వరించి పెళ్లాడినది. రాణీసంయుక్తయే జంకులేకుండా పృధ్వీరాజుని వరించి పెళ్లాడినది తన తండ్రియొక్క ఆగ్రహానికి పాత్రురాలైనా.సారస్వత విషయమునందుకూడా స్త్రీపురుషునితో సరిసమానంగా హక్కులను పొందినది. మొల్లరామాయణాన్ని మెచ్చుకోని ఆంధ్రుడెవడన్నా ఉన్నాడా? కాని ఈకాలంలో నాగరికతలో ఎంతో ముదంజవేసిన ఈ కాలంలో, స్త్రీ కేవలం బానిసైపోయిందంటే, అనగా బానిసగా పరిగణింపబడుతుందంటే, నమ్మండి. పురుషునిమల్లె ఆమె పునర్వివాహము చేసుకొనలేదు. ఆస్త్రీలో వారసత్వపు హక్కును పొందలేదు. చిన్నఉద్యోగం కూడా చేసేహక్కు ఆమెకు లేదు. వీటివన్నిటినీ మనము ధిక్కరించాలి. మనకు కావలసిన హక్కులు మనము పురుషులదగ్గర నుండి

బలవంతంగా లాక్కోవాలి. స్త్రీ పురుషునికే విషయంలోను తీసిపోదు అనేవిషయం చాటాలి. స్త్రీలు వంటింటిని విడిచిపెట్టాలి. ఇప్పుడు ఎంతమంది స్త్రీలు పురుషులవలె పట్టభద్రులు కావటంలేదు? అందుచేత మనం విద్యావిషయమునందుకూడా పురుషుతో సరిసమానంగా ఉండేటట్లుగా నడుచుకోవాలి. పురుషుల కళాశాల ఉన్న ప్రతిపట్టణాన్ని స్త్రీ కళాశాల కూడా ఒకటి నెలకొల్పబడాలి. మహిళాసమాజాలు దేశమునందు అనేకములు నెలకొల్పబడాలి. పట్టభద్రులైన స్త్రీలు పురుషులవలెనే ఆఫీసులలో ఉద్యోగము చేయగలిగే హక్కుని గగ్గోలుపెట్టి గవర్నమెంటువారు ఇచ్చేటట్లుగా చేయాలి. అన్నివిధములైన ఉద్యోగశాఖలలోనూ సరిసమానమైన నిష్పత్తిలో స్త్రీ, పురుష ఉద్యోగులుండాలి. ఫుట్బాలు, హాకీ, క్రికెట్టూ, టెన్నిస్సూ, టేబిలు టెన్నిస్సూ ఇత్యాది ఆటలంతా స్త్రీలు పాలుగొనడమే కాకుండా పురుషులనుకూడా ఓడించగలిగే సామర్థ్యాన్నీ శక్తినీ కనబరచాలి. అందుకు మహిళాసమాజములే తగుసదుపాయములను కలుగజేయవలెను. పునర్వివాహపు హక్కు స్త్రీకికూడా ఒసగునట్లుచేయవలెను. ఏభై ఏళ్లు నిండిన ముసలితొక్కులు పదహారేళ్ల పడుచులను పెళ్లాడగలిగినప్పుడు, ముక్కుపచ్చలారని వయస్సులో భర్తలను కోలుపోయిన అభాగినులు తమ యౌవనమును గంగపాలు చేయవలసినదేనా? పురుషునకున్నట్టే వాంఛ స్త్రీకికూడా ఉంటుందికదా? అటువంటప్పుడు పురుషుని ఆధిక్యత ఏమి? కట్నాల నిచ్చే దురలవాటు పారదోలాలి. పురుషులలో నలభై సంవత్సరములు దాటినవారికి పునర్వివాహం జరగకుండా ఉండేలా గమనించాలి. అంటే అటువంటివాడ్ని ఏ స్త్రీ పెళ్లాడకుండా ఉండేలాగ ప్రచారంచేయాలి. ఆస్తివాటా విషయంలోకూడా స్త్రీ పురుషునితో సరిసమానమైనహక్కును పొందాలి. అందుచేత స్త్రీ ప్రతీవిషయంలోనూ పురుషునితో సరిసమానమైన హక్కుల్ని పొందాలి. అందుకుతగిన ప్రచారం దేశంలోని సమాజములు చేయవలసినది. ఇప్పటికే ఉపన్యాసం చాలా దీర్ఘమవ్వటంవల్ల నేను ఇంతటితో విరమిస్తున్నా."

"అమ్మా దేవీ రక్షించావు ఇప్పటికన్నా విరమించి; ఈ స్త్రీసమాజంవాళ్ళకి మాట్లాడడానికి కాలపరిమితి అంటూ ఉండదా, ఈమె ఉపన్యాసానికి ఉపక్రమించి అరగంటపైగా అయ్యిందే, కాక మరేమి చేస్తుందిలే, అధ్యక్షురాలు కుర్చీలో ఆవులిస్తూ కూర్చుంటేను" అనుకున్నాను, నాలో నే నేసుమండీ.

ఖండనోపన్యాసకురాలు కమలాదేవి ప్రారంభించినది. "ప్రాచీనకాలంలో స్త్రీకి చాలా స్వాతంత్ర్యం ఉన్నట్లు ప్రారంభోపన్యాసకురాలు సూచించినది-ఆ స్వాతంత్రం ఎవరెవరికి ఎంతవరకూ ఒసగబడినది అనేవిషయాన్ని మనం గమనించాలి. అస్త్రవిద్యాప్రావీణ్యము, స్వయంవరపద్ధతి ఇవన్నీ రసపుత్రకన్యకలకే, క్షత్రియ కన్యకలకే అనండి, తగినవి. ఇక తక్కిన జాతులకు అటువంటి పద్ధతులున్నట్లుగా ఎక్కడా శాస్త్రమూలంగాకూడా తెలీటంలేదు. మొల్ల రామాయణం చాలా చక్కగా రచించినదన్నమాట వాస్తవమే, అందుకు చాలా హర్షిస్తున్నానుకూడా. ఎక్కడో ఒక కవయిత్రిని చూపి తద్వారా సారస్వత విషయమునందుకూడా స్త్రీకి స్వాతంత్ర్య మొసగబడినది అనడం చాలా సాహసం. స్త్రీ ఆదినుండీ బానిసయే. దానికిముఖ్యకారణము ఆమె బలహీనతయే. శారీరకంగా ఆమె పురుషునితో ఎంతమాత్రమూ సరిపోలలేదు. ఆమె అబల, పరాధీన. పెళ్లిఅయ్యే పర్యంతమూ తండ్రిపైనా, తదుపరి

కథాంజలి

అన్ని హిగ్గిన్ బాథమ్సు బుక్ స్టాల్సు లోను దొరకును. వెల 0-2-0

భర్తపైనా, వృద్ధాప్యమున ఆమె ఆధారపడవలసినదే. నీవు ఇంట్లో కూర్చుని పిల్లల్ని జాగ్రత్తగా చూచుకుంటూ అల్లిక ఇత్యాదిపనులయందు నిమగ్నవై యుండి సంసారవిషయాన్ని సాక్షీగా చూస్తూవుండు. నేను నీకు జీవనాధారమైన ద్రవ్యమును సంపాదించుకుని తీసుకొచ్చి ఇస్తానని పురుషుడు చెబుతున్నప్పుడు, స్త్రీ సంపాదన విషయమై తహతహపడవలసిన అవసరమేమి? ఇంట్లో సుఖంగా కూర్చుని కులాసాగా కాలక్షేపం చేయకుండా వుద్యోగం చేసే ఖర్మం మనకెందుకు? ఇక ఆస్థివిషయమై స్త్రీలు పురుషులతో తగాదా పడవలసిన అవసరం ఎందుకు? స్త్రీకి జీవితమునందలి మూడుదశలయందూ రక్షణ ఉంటూ ఉంటే ఆస్తినిగురించి ఆమెఎందుకు ప్రయాసపడాలి? ఎప్పుడైతే పెళ్లిచేసుకొన్న భర్తని కోలుపోయినదో అంతతోటి ఆమెయొక్క సదవాత్వము నశించినదన్నమాట. ఇక పునర్వివాహం ఎందుకు? వాంఛతనంతట తానురాదు– కామమును రేకెత్తించే కథల్ని చదవడంగాని, సినిమాల్ని చూడడం గాని బొమ్మల్ని చూడడంగాని తటస్థించినపుడే స్త్రీయొక్క మనస్సుగాని పురుషుని మనస్సుగాని కొద్దిగా చలిస్తుంది. అటువంటివాటిని చెయ్యకపోతే? స్త్రీ దైవభక్తిపరురాలైతే, సుగుణవతిఅయితే అటువంటి వాంఛని త్వరగా అణచివేయగలదు. భక్తివిజ్ఞానము ఇటువంటి విషయములలోనికి వాంఛని మరలించుకొనగలదు. స్త్రీ నవీన నాగరికత అనే ప్రళయంలో కొట్టుకొనిపోక చిత్తస్థయిర్యమూ నిర్మల ప్రవర్తనా కలిగియుండాలిఅని నేను మనవిచేసుకుంటున్నాను. పసుపుయొక్క సుగుణాన్ని గ్రహించలేక ఇప్పటి స్త్రీలు దానిని త్యజించడమే కాకుండా పౌడరు ముఖానికద్దుకుంటున్నారు. పసుపు రాసుకోకపోవడంవల్ల స్త్రీలకుసహితం గడ్డాలూ మీసాలూ ఈకాలంలో మొలుస్తున్నాయి'' అని ఆమె అన్నప్పుడు నేను అధ్యక్షురాలి ముఖాన్నీ,

(తరువాయి 17 వ పేజీలో)


# చక్కని కురులు




మీరు ప్రక్కపాపిడ తీసికొన్నను మధ్యపాపిడ తీసికొన్నను వ్రేలాడు జడవేసికొన్నను జడవేసికొని చుట్ట చుట్టుకొన్నను లేక ఊరకనే చుట్ట చుట్టుకొన్నను మరేవిధముగా నలంకరించుకొన్నను అందనుగు విస్తారమయిన కురులు ముఖ్య అవసరము. కేశవర్ధిని సమృద్ధిగా అందమైన కేశములను పెంచును.

సహజ సౌందర్యము దేవునిప్రసాదము. ఐతే కురుల అందమును కృషిచేసి మీరు కేశవర్ధిని వల్ల పొందవచ్చును.

చిన్నతనములోనే కేశముల ఆరోగ్యమునకు, కురుల అందమునకు కేశవర్ధినితో పునాది వేయుడు. కేశవర్ధినీ కటాక్షములచే పెంపొందని కేశములు లేవు. ఎట్టి కురులనైనను వృద్ధి చేయును.

## కేశవర్ధిని

అందమైన కేశములను పెంచి
వాటిని గట్టిపర్చు కేశవర్ధిని కొనుడు.
కేశవర్ధిని అ. 12. కేశవర్ధిని షాంపూ అ. 12.
ప్యాకింగు, పోస్టేజి అధికము.
వర్తకులందరివద్దను దొరుకును లేక

## సౌత్ ఇండియా కెమికల్స్,
ఆర్. ఎస్. పురం : : కోయంబత్తూరు,
ఏలూరు ఏజంట్లు:- రావ్స్ మెడికల్ స్టోర్స్.

(13 వ పేజీ తరువాయి)

ఇంకా ప్రక్కన కూర్చునున్న ఇద్దరు ముగ్గురు సోదరీమణుల ముఖాన్ని చూచి ఆమె చెప్పిన మాట నిజమేసుమా అని బయటికి అనబోయి, నాలికని కొరుక్కున్నాను.

"అందుచేత ఓ సోదరీమణులారా! మనం అనవసరమైన కొత్తపోకడలలో మితిమీరిపోక వీలైనంత సబబైన పద్ధతులలో చరిస్తూ మనమన పురుషుల ఆదరణని పొందుతూ సుఖమయ జీవితమును గడపవలసినదిగా చెప్పి విరమిస్తున్నా"నని చెప్పి ఆమె వేదిక నుండి క్రిందికిదిగింది.

ఇంకా ఇద్దరు ముగ్గురు చిల్లరఉపన్యాసకురాండ్రు తమశక్తికొలదిఉపన్యసించిరి. అంతటితోటి అయిపోయిందికదా ఇంటికిపోవచ్చు ననుకునేలోగా పార్వతీదేవి తనదృక్కుల్ని నావైపు ప్రసారించి "ఏమండీ మీరు మహిళాభ్యుదయము ఎన్నో కథలూ,వ్యాసాలూ రాసివుండడం మేము ఎరుగుదుము. అందుచేత మీ అభిప్రాయమునుకూడా మాకు తెలియజేయవలసినది" అని మందస్మితవదనారవిందముతో నుడువగానే కర్తవ్యంబొండులేక దీర్ఘోపన్యాసమును గడంగితిని :

సోదరీసోదరులారా! పూర్వకాలమున స్త్రీలు చాలావరకూ బానిసలుగా ఉంటూవచ్చిన విషయం నిజమే. స్త్రీ అబల. వివాహం కాకపూర్వము తండ్రిపైనా, తదుపరి భర్తపైనా, ముసలితనంలో కుమారునిపై ఆధారపడవలసినదే అనునది పాతకాలపు విషయం: స్త్రీని 'అబలఅబల'అనిచెప్పి అణచిపెట్టే ఉద్దేశంతో పురుషుడు చేసేప్రచారమే అదిఅంటాను నేను. పురుషునీ స్త్రీనీ సరిసమానమయినపరిస్థితులలోఉంచి, స్త్రీకి పురుషునికీ సరిసమానమయిన పనుల్ని యిచ్చి అప్పుడు స్త్రీ తనవిధ్యుక్తధర్మమును తాను నెరవేర్చక పోయినప్పుడు ఆమెను అబల అనవలెను కాని, అనవసరంగా ఆమెను పురుషునితో సరిసమానమయిన పరిస్థితులనేమి కల్పించకుండా ఆమెని అబల అనడం చాలా అన్యాయం అంటాను నేను. లోకజ్ఞానం సంపాదించే నిముత్తమయి, విజ్ఞానాన్ని అభివృద్ధి పరచుకొనుటకై, స్త్రీలు పట్టభద్రులు కావసినదీ, అందుకు మేమూ చాలాసంతోషిస్తాం. శ్రీమతి స్వరస్వతి అన్ని ఉద్యోగశాఖలలోనూ స్త్రీకి పురుషునితో సరిసమానమయిన హక్కులనిమ్మన్నది. అందుకు నేను ఒప్పుకోను. కలక్టరు ఉద్యోగానికీ పోలీసు ఉద్యోగానికీ స్త్రీతగదు. వాటికి దృఢగాత్రులూ కఠినహృదయులూ కావాలి. కఠినహృదయుల్నంటే దృఢమనస్కులన్నమాట.ఇక వకీలు, స్కూలుమేస్టరీ, వైద్యవృత్తి ఇటువంటిఉద్యోగాల్లో స్త్రీలు స్వేచ్ఛగా పాలుగొనాలి. వాటిలో వాళ్లు పురుషుని కొంతమాత్రమూ తీసిపోరు. ఏభై అరవై ఏళ్ళు నిండిన వృద్ధులు నవయౌవనలను పెళ్లాడుతున్నప్పుడు, బాల వితంతువులు పునర్వివాహము చేసుకొన కూడదనడం

భారతదేశంలో అతిశ్రేష్ఠమైనది




జాబ్కొ ఫౌంటింక్

అతి చవక

చాలా క్రూరం. భర్తఅంటే ఏమిటో తెలియని పరిస్థితిలో భర్తనుకోలుపోయిన బాలికలూ, ఏదో కొద్దికాలం భర్తతో సంసారసుఖాన్ని అనుభవించి మాతృత్వమును వహించకముందే విగత భర్తృకలూఅయిన స్త్రీలూ పునర్వివాహమునకర్హులు అనే చట్టం అమలులోకివచ్చేటట్లుగా స్త్రీలు ప్రచండమయిన ప్రచారం చేయవలసిది. అందుకు మూలంగా ఆత్మహత్యలూ, మరణములూ నివారింపబడతవి. అటువంటి స్త్రీలు అవినీతికి ఒడిగట్టవలసినఅవసరంఉండదు. క్రీడలయందూ వ్యాయామ విషయములందూ స్త్రీలు ముందంజ వేయవలసినదే. వాటియందుకూడా ఆరితేరిన స్త్రీలు కొందరున్నారు అనిచెప్పటకు నేనెంతో సంతోషిస్తున్నా, ఇక వారసత్వపు విషయమున స్త్రీ పురుషునితో సరిసమానమయిన హక్కుని పొందవలసినదే. పురుషుని ఆధిక్యతఏమి? స్త్రీలు ఫేసుపౌడరులతోటి, హ్యాటెక్సులతోటి, లిప్స్టిక్కులతోటి తలవెలలతోటి ముండా జాకెట్లతోటీ, జార్జెట్టులతోటీ, ఎత్తుమడమల జోళ్లతోటీ, అనవసర సులోచనములతోటీ తృప్తిపడక, అవే తమకు కావలసినవి అనుకోనకుండా, తమ హక్కులకై తాము ధీరముగాపోరాడవలెను" ఇంకా ఏదో అనబోతున్నా, ఇంతలో నాతలకేదో ఠంగుమని తగిలింది. అంతటితో నాకు మెలుకవ వచ్చింది. లేచిచూడగా మంచం కోడుకి నా తల తగిలినట్లుగా తెలిసింది. బొబ్బఎత్తికూడా. తలకి దెబ్బతగిలిన చోటుని చేతితో రాస్తూ" ఇంతాచేసి ఇదంతా వట్టి కలా అనుకున్నా నేను.


# శ్రీ ఆంధ్రవాచస్పత్యము

(ద్వితీయ ముద్రణము) వెల రు. 30-0-0.

చందాదార్ల గడువులు:—(1) 31-10-45 మొదటి గడువుఫలితము (కాకినాడ ఆంధ్ర బ్యాంకిలో నిల్వ) చందాదార్లవల్ల జమ రు. 355 లు. (2) 30-11-45 తేదీలోగా సొమ్ముతో దరఖాస్తు పంపినవారికి ఒకసెట్టు (4 సంపుటములు) రమారమి 3500 పుటలు రు. 16 లు; (3) 30-12-45 తేదీలోగా (డిటో) రు. 18 లు, (4) 31-1-46 తేదీలోగా (డిటో) రు. 20 లు; (5) 28-2-46 తేదీలోగా (డిటో) రు. 25 లు; (6) 1-1-46 మొదలు అచ్చుముగియువరకు నెలకు 100 పుటలకు పోస్టేజీతో రు. 1-5-0 లు; (7) పైగడువులననుసరించి యేకగ్రీవముగ ఒకేసారి ముందుగ మిత్రులను ప్రోత్సహించి పదిసెట్లకు సొమ్ము పంపువారికి కొకసెట్టు వుచితము. (8) ముద్రణానంతరము రు. 30 లు; త్వరపడుడు.

ఇట్లు,

ఆంధ్రవిద్యావాచస్పతి కొట్ర శ్యామల కామశాస్త్రి,

కరప, కాకినాడ, తూ॥ గో॥ జిల్లా.